నేటి దినపత్రిక సూర్య

శనివారం
25 నవంబర్
2023
పేజీలు 8

గుంటూరు
పల్నాడు



సంక్షేమ పథకాల సంతృప్తి స్థాయిని పెంచడమే

# వికసిత్ భారత్ లక్ష్యం

- రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వెల్లడి
- ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- వికసిత్ భారత్ ప్రతిజ్ఞ చేసిన అధికారులు
- సంకల్ప భారత్ లో అందరూ భాగస్వాములు కావాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కేంద్ర ప్రభుత్వం పధకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలందరికీ అందించటమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశ్యం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌ. జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శుక్రవారం లాలుపురంలోని ఎవిఆర్ కన్వెన్షన్ లో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌ. జస్టీస్ ఎస్.అబ్దూల్ నజీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, గ్రామ, వార్డు సచివాలయాల స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభరి అధికారి పీయూష్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, ప్రత్తిపాడు శాసనసభ్యులు మేకతోటి సుచరిత, నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగమనోహరనాయుడు, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మద్దాళి గిరిధర్ , జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామంజనేయులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌ. జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ , పౌర సరఫరాల శాఖ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, ఆరోగ్య శాఖ ఆయుష్మాన్ భారత్, టీబీ స్క్రీనింగ్, ఎలిమినేషన్, నెహ్రూయువకేంద్రం, గ్రామ వార్డు సచివాలయ శాఖ మై భారత్ వాలంటీర్ ఎన్రోల్మెంట్ మరియు ఆధార్ క్యాంప్, వ్యవసాయ **మిగతా 3వ పేజీలో**

గురజాల..900 ఏళ్ళ నాటి చరిత్రకు సాక్షీభూతం..చారిత్రక సంపదను తన పొత్తిల్లలో దాచుకుని ఆధిపత్య రక్కసిని నిరంతరం పోషిస్తూనే ఉంటుంది.ఒక వైపు ఆధ్యాత్మిక సౌరభాలను వెదజల్లుతూనే మరో వైపు ఆధిపత్య రాజకీయాలను కూడా పెంచి పోషించడం పల్నాడులో నైజంగా మారింది.అనేక ఖనిజ సంపదను తనలో నిక్షిప్తం చేసుకున్న పల్నాడు లోని గురజాల నియోజకవర్గం మైనింగ్ ఆధాయంలో రాష్ట్రంలోనే కడప,ప్రకాశం జిల్లా చీమ కుర్తి తర్వాత ఆదాయంలో గురజాల నియోజకవర్గం కూడా ఒకటిగా భావిస్తున్నారు. ఒకప్పడు మైనింగ్ అంటే తెలియని వారు ఇప్పుడు మైనింగ్‌లో వస్తున్న ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుని గురజాల నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి సిద్దమవుతున్నారన్న భావన వ్యక్తమవుతోంది. దీంతో మేమంటే మేము అనే రీతిలో సీటు కోసం ముమ్మర ప్రత్నాలు గుమ్మనంగా చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా

గురజాల సెగ్మెంటుపై..

# గుమ్మనంగా ప్రయత్నాలు..!!

- జిల్లాలో సెగ్మెంట్లు ఉన్నా గురజాలపైనే మోజు
- గెలుస్తామన్నా ధీమానా..మైనింగ్ మూ(ట)లాల ఆశలా..?
- బీసి కార్డు మళ్ళీ ప్రయోగించే ఛాన్సు ఉందా..
- గురజాలపై ఎంపి కృష్ణదేవరాయలు కన్ను..?



రాజకీయం.. ఇదో మాయా ప్రపంచం.అందినట్లే ఉంటుంది అందకుండా పోతోంది.రాజకీయ ప్రపంచంలో ఎంరి ఆటలు వారు ఆడుకుంటారు. వ్యూహాత్మకంగా పన్నాగాలు పన్నుతారు. ఒకటి కాదు..రెండు కాదు..అనేకప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటారు. ఆధునిక రాజకీయ యువనికపై అనేక అంచనాలతో ముందుకు కదులుతారనడంలో ఏమాత్రం సందేహంలేదు.అందుకు అనుగుణంగా పార్టీలు సైతం సామాజిక,ఆర్ధిక వనరులు, గెలు గుర్రాలు అంటూ చెపుతూ అభ్యర్ధులను రంగంలోకి దించుతారు. ఈనేపధ్యంలో అనేక మంది నియోజకవర్గాలు,అక్కడ ఉన్న గెలుపు ఓటములు, నియోజకవర్గం ధనిక నియోజకవర్గంమా.. ఆదాయం ఎక్కువగా ఉంటుందా.. అనే కోణంలో పోటీ చేయాలను కున్న ఔత్సాహికులు నర్మగర్భంగా తాను ప్రత్నాత్నాలు చేసుకుంటారనడంలో ఏ మాత్రం సందేహం లేదు.రాష్ట్రంలోనే అలాంటి చరిత్ర. ఆదాయం ఉన్న నియోజకవర్గాలలో గురజాల **మిగతా 3వ పేజీలో**

సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకు

# ముందస్తు బెయిల్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకు ముందస్తు బెయిల్ హత్యాయత్నం కేసులో పొన్నూరు మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. హత్యాయత్నం కేసులో గుంటూరు జిల్లా పొన్నూరు మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర సహా ఇతరులకు హైకోర్టు శుక్రవారం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం రంగాపురానికి చెందిన కొందరు రైతులు అక్కడ సంగం డెయిరీ ఆధ్వర్యంలోని పాల కేంద్రానికి పాలు సరఫరా చేశారు. దాని బకాయిలు అడిగేందుకు వారు ఇటీవల చేబ్రోలు మండలం వడ్లమూడిలోని డెయిరీ వద్దకు రాగా ఘర్షణ జరిగిందని, బాధితుల్లో ఒకరైన రాము ఫిర్యాదు మేరకు 15 మందిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని చేబ్రోలు సీఐ తెలిపారు. ఈ కేసులో 14వ నిందితుడిగా ధూళిపాళ్ల నరేంద్రకుమార్, 15వ నిందితుడిగా జానకిరామయ్య పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. విచారణ చేపట్టిన హైకోర్టు ధూళిపాళ్ల నరేంద్ర సహా ఇతరులకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.



# విజ్ఞాన్‌లో జనవరి 1 నుంచి జాతీయ స్థాయి క్రికెట్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో వచ్చే సంవత్సరం జనవరి 1 నుంచి మహోత్సవ్-2కే24లో భాగంగా జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రికెట్ చాంపియన్‌షిప్ **మిగతా 3వ పేజీలో**

## అంగన్వాడీ కేంద్రాలకు ప్రత్యేక బోర్డులు అందజేత




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కమిటీ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త, స్టిక్కరింగ్ షాప్ అధినేత దావల ప్రేమ్ కుమార్ ( నాని) తన తండ్రి ఏసోబు పేరు మీద సత్తెనపల్లి మండలం కట్టమూరు గ్రామం ఎస్సీ అంగన్వాడి సెంటర్ –3, గోరంట్ల గ్రామం ఎస్సీ అంగన్వాడి సెంటర్ –1 లకు ప్రత్యేకమైన బోర్డులు స్టిక్కరింగ్ చేసి శుక్రవారం బహుకరించారు. అదేవిధంగా భట్లూరు గ్రామానికి చెందిన అంగన్వాడి సెంటర్ పిల్లలకు ఆయిల్ ప్రింటింగ్ తో కూడిన ఫ్రూట్స్ చార్టులు బహుకరించారని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుంటూరు, పల్నాడు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప తెలిపారు. దావల ప్రేమ్ కుమార్ (నాని)ని మల్లెల చిన్నప్ప, అంగన్వాడీ టీచర్స్ మదమంచి రమాదేవి, సుశీల, రాణి, సుస్మిత, అభినందించారు.

## యుటిఎఫ్ మహాసభలను విజయ వంతం చేయండి




దుర్గి మేజర్ న్యూస్ :స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ దుర్గి నందు జరిగిన కార్యక్రమంలో 26 నవంబర్ 2023 ఆదివారం నాడు గురజాల చల్లగుండ్ల గార్డెన్స్ లో పల్నాడు జిల్లా యుటిఎఫ్ మహాసభలు జరుగు కార్యక్రమానికి సంబంధించి దుర్గి మండలం నూతన కమిటీ చేత ఈ మహాసభల పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ దుర్గి మండలంలో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు యుటిఎఫ్ పలనాడు జిల్లా మహాసభలకు ఎక్కువ మంది హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా పట్టాభి సీతారామయ్య జయంతి వేడుకలు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్:పెదకూరపాడు మండలం 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య జయంతిని ఘనంగా జరిపి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా,జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా,ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకుడిగా, డాక్టర్ గా, పాత్రికేయునిగా,గ్రంథకర్తగా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి,పిసి చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యంతో చేనేత కనుమరుగు: రుసింగప్ప

పెదకూరపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక విధానాలతో చేనేత పరి శ్రమ కుంటుపడుతుందని దీనివల్ల చేనేత కార్మికులు అప్పుల పాలు కావడమే కాకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని రాష్ట్ర జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం అధ్యక్షులు నెల్లూరి రుషింగప్ప అన్నారు . మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో శుక్రవారం జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం సమక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా సం ఘం నాయకులు హనుమంతరావు అధ్యక్ష వహించగా రుసంగప్ప మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత నేతలను ఆదుకోకపో వడంతో నేత ల వృత్తిని మానుకుంటున్నారని జీవన ఉపాధి కోసం వలస పోతున్నారని రుసంగప్ప వివరించారు. ముఖ్యంగా 11 రకాల వస్త్రాలను చేనేత కార్మికుల తయారు చేస్తే వారి జీవనాధారం పెరగడంతో పాటు చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిందన్నారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని చేనేత కార్మికులకు 1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చేనేత పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం బురద మాని చేనేత కార్మికులకు న్యాయం చేయాలన్నారు. పెదకూ రపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ చేనేతను స్వయం ఉపాధి రంగంగా గుర్తించి పరిశ్రమ అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు. అలాగని చేనేత అడ్వైజర్ బోర్డును పునర్ధించాలని ఆప్కోను మరింత పటిష్ఠమంత చేయాలని కోరారు. రాష్ట్ర చేనేత సంఘం కార్యవర్గ సభ్యులు కస్తూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ యువజన పథకాన్ని అమలు చేయాలని చేనేత పై జీఎస్టీ రద్దు చేయాలని రిజర్వేషన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే



చేనేత కార్మికులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. నూలు పట్టు పై 40 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయాలని నేతన్న నేస్తం అందరికీ అందేలా చర్య తీసుకోవాలని ఆత్మహత్యలకు పాల్పడిన నేతన్నల కుటుంబాలకు ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు హనుమంతరావు రమేష్ గోలి వంశీ శంకర్ మాజీ ఎంపీటీసీ గాలి యలమందయ్య నియోజవర్గ జాతీయ చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు చల్లపల్లి సత్యం అనుముల వెంకట్రావు మల్లేశ్వరరావు సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నా ప్రసంగించారు.

# క్లాప్ మిత్రలకు ఆరోగ్య బీమా పై అవగాహన కార్యక్రమం




నూజెండ్ల, మేజర్‌న్యూస్: ఐటీసీ–సెర్ప్ ఆధ్వర్యంలో క్లాప్ మిత్రలకు ఆరోగ్య బీమా పై అవగాహన కార్యక్రమంను మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. వీరభద్రచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ పేద అణగారిక గ్రామీణ కుటుంబాలు,పట్టణ కార్మిక కుటుంబాలను గుర్తించిన వృత్తి వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందిస్తుందని అన్నారు. ఐటిసి–సెర్ప్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలో ప్రతిరోజు చెత్త సేకరణ కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో మరుగునీరు కుంటలు లేకుండా చేసి ప్రజల ఆరోగ్యాలకు రక్షణగా నిలవాలని తెలిపారు. క్లాప్ మిత్ర ఆరోగ్య భీమాలకు సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్ డి రవికుమార్, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ సమన్వయకర్త సుబ్బరామయ్య, ఐటీసీ సిబ్బంది ప్రదీప్ కుమార్, ఏసోబు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త వీరబ్రహ్మేంద్రస్వామి



రెంటచింతల, మేజర్‌న్యూస్: కాలజ్ఞానం బోధించి, సకల జనుల హితం కోరిన గొప్ప సంస్కర్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి అని వైకాపా నేత పేర్ల ముత్తయ్య పేర్కొన్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలోని గోవిందాంబ సమేత వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్ర స్వామి 415వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్య క్షుడు కత్తెరపల్లి భిక్షాచారి ఆధ్వర్యం లో జరిగిన ఈ వేడుకలలో పాల్గొన్న ఆయన వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో ఏ వింత జరిగినా కాలజ్ఞానంలో బ్రహ్మంగారు ఎప్పుడో చెప్పారని ప్రజలు చర్చించుకోవడం గమనించదగిన విషయమన్నారు. పరమత సహనాన్ని, సర్వ మానవ కల్యాణాన్ని ఆకాంక్షించి అను సరింపజేసిన మహోన్నత ఆశయ వాది పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి అని కొనియాడారు. జీవి తంలో ప్రతి ఒక్కరూ బ్రహ్మంగారి మఠాన్ని సందర్శించుకోవాలని సూచి ంచారు. ఆలయంలో విశ్వకర్మ లందరూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశా రు. కార్యక్రమంలో మోదేపల్లి వెంకటేశ్వరాచారి, వేములూరి వెంకటాచారి, చెన్నుపాటి నరసింహాచారి, తంగిళ్లపల్లి లక్ష్మీనారాయణాచారి, నవులూరి శ్రీనివాసాచారి,పోలోజు లక్ష్మాచారి, బోయిన కొండలు, పల్లెర్ల వెంకటరెడ్డి, కోటయ్య, దూదేకుల సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లె బస్సును పునరుద్ధరించాలి: ఊరే మార్క్



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: విజయపురిసౌత్ నుంచి రేపల్లె వెళ్లే ఎక్స్ ప్రెస్ బస్సును తక్షణమే పునరుద్ధరించాలని స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకుడు ఊరే మార్క్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్, విజయపురిసౌత్ నుంచి సుదూర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక స్థానికులు, పర్యాటకులు ఇబ్బందులకు గురువుతున్నట్లు చెప్పారు.విజయపురిసౌత్ నుంచి గుంటూరు మీదుగా రేపల్లె వెళ్లే ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు ఎంతో సౌకర్యం గా ఉందన్నారు. ఇటీవల రేపల్లె బస్సును నిలిపివేయడంతో స్థానికులు, పర్యాటకులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు రేపల్లె బస్సును వెంటనే పునరుద్ధరించాలని కోరారు.

## 26 న ఆశ్రమంలో జ్వాలాతోరణం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి పట్టణం, గుంటూరు రోడ్ లోని శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం లో ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం నిర్వహింపబడుతుందని ఆశ్రమ వంశ పారంపర్యం ధర్మకర్త మఠాధిపతులు పూజ్య లలితాంబ మాతాజీ శుక్రవారం తెలిపారు. పౌర్ణమి రోజు లక్ష దీపోత్సవం, స్వామి వారి పల్లకీ సేవ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. రాత్రికి శివ భజన దీక్ష ధరించిన స్వామి లందరికీ బిక్షా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఆశ్రమం లో భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆశ్రమం ను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# స్థానిక యువకుడ్ని నాకు ఒక్క చాన్స్ ఇవ్వండి: న్యాయవాది "జొన్నలగడ్డ" విజ్ఞప్తి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: స్థానికుడిని విద్యావంతుడైన నాకు, ప్రజలకు సేవ చేసుకునేందుకు ఒక్క చాన్స్ ఇవ్వాలని "జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ)" పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పార్టీ లో చేరి సంవత్సరం పూర్తయిన శుక్రవారం సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రి రోగులకు పండ్లు పంపిణీ, అన్నసంతర్పణ నిర్వహించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ తో పాటు మేమంతా నీతి నిజా యతీగా అలుపెరగని పోరాటం చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో 85% ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలైన బహుజనులను స్వాతంత్రం నుండి అధికారంలో భాగస్వామ్యం ఇవ్వకుండా కేవలం ఓటు బ్యాంకు గా ఉపయోగించుకుంటూ రాయితీలకే పరిమితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను లోకల్... ఇక్కడే పుట్టాను.., ఇక్కడే పెరిగాను..ఇక్కడే న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నానని చెప్పారు.. నేను నియోజకవర్గ ప్రజలకు అధ్యాపకుడు(లెక్చరర్)గా,. పాత్రికేయులు, న్యాయవాదిగా సుపరిచితుడునని అన్నారు. సమాజంలో దాగి ఉన్న రుగ్మతలు, అవినీతిని నిర్మూలించి ప్రజలను చైతన్యం చేయడంలో ఒక పాత్రికేయునిగా తన వంతు కర్తవ్యం నిర్వహించానని తెలిపారు. ప్రజలకు సత్వర న్యాయ సహాయం అందించడంలో ఒక న్యాయవాదిగా పాటు పడుతున్నానని పేర్కొన్నారు. మొదటిసారిగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జై భీమ్ రావు భారత్ పార్టీ తరుపున సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వచ్చిందని చెప్పారు. సేవకు ఒక్క ఛాన్స్ ఇవ్వా లని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్య క్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు జడ కమల్ కుమార్, మహంకాళి వెంకట్రావ్, మాలపాటి దేవరాజ్, కొరబండి రాబర్ట్, రాజా, దాసరి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అబ్రహం, పద్మారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సంతృప్తి స్థాయిని పెంచడమే వికసిత్ భారత లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

శాఖ భూసార పరీక్షలు, ప్రకృతి వ్యవసాయం పై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. పంట పొలంలో రసాయనాలు వెదజల్లెందుకు ఉపయోగించే అత్యాధునిక డ్రోన్ ప్రదర్శనను పరిశీలించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఐఈసీ వ్యాన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌ. జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే ప్రధాన ఉద్దేశ్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర దేశవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, నగర పంచాయతీలు మరియు పట్టణ స్థానిక సంస్థలలో ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించేలా నిర్వహించటం జరుగుతుందన్నారు. అర్హత ఉండి పథకాల ప్రయోజనాలు పొందని వారికి లబ్ధి అందించటం, పథకాల గురించి వివరించటం, అవగాహన కల్పించటం, పథకాల లబ్ధిదారులను నేరుగా కలసి వారి అనుభవాలను పంచుకోవటం, యాత్ర సమయంలో గుర్తించిన అర్హులకు పథకాలు అమలుకు నమోదు చేయటం ప్రధాన లక్ష్యాలు అన్నారు. భారత ప్రభుత్వం గిరిజన ప్రజల అభివృద్ధి కోసం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నివసించే ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అనేక కార్యక్రమాలను సంతృప్త స్థాయిలో అమలు చేస్తుంది. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని ప్రధాన కార్యక్రమాలలో పేదకుటుంబాలకు ఉచిత ఆరోగ్య సంరక్షణకు సంవత్సరానికి రూ. ఐదులక్షలు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా అందిస్తుందన్నారు. ప్రదాన మంత్రి ఆవాస్ యోజన, అర్బన్ హౌసింగ్ స్కీమ్, స్వచ్ఛ భారత్ అభియాన్ అర్బన్ వంటి పథకాలతో పాటు, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ పేదరిక నిర్మూలన కార్యక్రమాలు, పీఎం స్వానిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయాన్ని అందించటం తదితర కార్యక్రమాలను అమలు జరుగుతున్నాయన్నారు. వివిధ మంత్రిత్వశాఖలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ఇందులో చురుగ్గా పాల్గొని పథకాలకు అర్హులైన వారిని అత్యధిక సంఖ్యలో ప్రయోజనం అందించేలా చేయటం ద్వారా భారతదేశం నిజమైన అభివృద్ధిలో బాగస్వాములు కావాలన్నారు. దీని కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పౌరులు అందరూ కలిసి అన్ని వర్గాల ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించి అర్హులైన వారు ఇందులో పాల్గొనేలా చేసి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయవల్సిందిగా కోరారు.రాష్ట ప్రభరి అధికారి పీయుష్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి దేశాన్ని వికసిత్ భారత్ గా తీర్చిదిద్దటమే ప్రధాన లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ యాత్రను జాతీయ స్థాయిలో నవంబరు 15వ తేదీ గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోది, రాష్ట్రంలో పార్వతీపురం అరకులో రాష్ట్ర గవర్నర్ గౌ. ఎస్. అబ్దుల్ నజీర్ ప్రారంభించటం జరిగిందన్నారు. ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సక్రమంగా అందించటం ద్వారానే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్ ద్వారా 12 కోట్ల కుటుంబాలకు సంవత్సరానికి ఉచిత ఆరోగ్య సంరక్షణకు సంవత్సరానికి రూ.5 లక్షలు అందిస్తుందన్నారు. గరీబ్ కళ్యాన్ యోజన, పీఎం ఉజ్వల యోజన, విశ్వకర్మ తదితర పథకాల పేదల ఆర్థిక అభివృద్ధికి అమలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో పేదల సంక్షేమం, అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయాలు, హౌసింగ్ ప్రత్యేక ప్రదాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్రను దేశస్థాయిలో గిరిజన ప్రాంతాల్లో నవంబరు 15వ తేదీన గౌ. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు, రాష్ట్ర స్థాయిలో పార్వతీపురం అరకు నుంచి రాష్ట్ర గవర్నర్ గౌ. జస్టిస్ ఎస్ అబ్దూల్ నజీర్ గారు ప్రారంభించటం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం పేదలందరికీ ఇళ్ళ పథకం, వ్యవసాయానికి సంబంధించి రైతుభరోసా, వైఎస్సార్ ఆసరా వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో ప్రజలందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించి, అర్హులకు లబ్ధి అందించటం జరుగుతుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, అర్హత ఉన్న వారిని లబ్ధిదారులుగా నమోదు చేయటం లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నవంబరు 26 నుంచి జనవరి 26వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిర్వహించనున్నారన్నారు. నవంబరు 24వ తేదీ నుంచి జనవరి 26 వరకు జిల్లాలోని 258 గ్రామాల్లో 60 రోజుల్లో, గుంటూరు , తాడేపల్లి మంగళగిరి నగరపాలక సంస్థలతో పాటు తెనాలి, పొన్నూరు మున్సిపాల్టీలలో 40 ప్రాంతాల్లో 20 రోజుల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను జిల్లాకు కేటాయించిన రెండు ప్రచార వాహనాలు ద్వారా కార్యక్రమాలు నిర్వహించేలా షెడ్యూల్, రూట్ మ్యాప్ రూపొందించటం జరిగిందన్నారు. రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ దేశం గోప్ప శక్తిగా ఎదుగుతున్న దిశగా ప్రయాణిస్తుందన్నారు. రాష్ట్రంలోను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మన రాష్ట్రం పరిధిలోను దేశం ముందుకువెళుతున్న విధంగా రాష్ట్రంలోను ప్రణాళికలు అమలు చేస్తూ ముందుకు తీసుకువెళ్తుందన్నారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ సమాజాభివృద్ధి కొరకు మరియు పేదల అభివృద్ధి కొరకు భారత ప్రభుత్వము గౌరవనీయ ప్రధానమంత్రి గారు నిర్దేశించిన విధముగా 17 పథకముల అమలు దాని వలన జరిగిన, జరుగుచున్న అభివృద్ధిని ప్రజలకు తెలియపరుచుటకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ యాత్రలో ప్రచార రథము ద్వారా అన్ని గ్రామములలో పర్యటిస్తూ ప్రధానమంత్రి సందేశము, పథకముల అమలులో వ్యక్తిగతముగా ఎవరెవరికి ఎంత అబ్ధి కలిగినది వారి అనుభవాలు తెలియపరిచే క్లిప్పింగ్స్, చిన్న చిన్న నాటికలు ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజా బాహుళ్యము లోకి తీసుకొని వెళ్ళాలని కేంద్ర ప్రభుత్వము నిర్దేశించిన మార్గదర్శక సూత్రములు నిర్వహించటం జరుగుతుందన్నారు. భారత ప్రభుత్వము, గ్రామముల స్థాయిలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలను ఆదుకొని ఆర్థిక పరిపుష్టి కలుగచేయవలననే సంకల్పముతో 17 పథకములను ప్రవేశపెట్టిందన్నారు. గర్భిణీలు ఆరోగ్యవంతమైన శిశువును అందించటానికి పోషణ్ అభియాన్ ద్వారా మంచి ఆహారం అందించటం తదితర కార్యక్రమాల ద్వారా దేశాన్ని ఉన్నత స్థితికి తీసుకువెళ్ళటానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోది కృషి చేస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించటానికే వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించటం అభినందనీయం అన్నారు.పీయం కిసాన్ రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం ద్వారా ఆర్థిక ఆసరా పొందుతున్న విధానాన్ని తెలిపారు.

## విజ్ఞాన్‌లో జనవరి 1 నుంచి జాతీయ స్థాయి క్రికెట్

(మొదటి పేజీ తరువాయి)

పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలకు యంగ్ ఇండియన్స్ (వుయ్ కెన్ వుయ్ వెల్) సంస్థ ఈవెంట్ పార్టనర్‌గా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. యూనివర్సిటీలు, ఇంజినీరింగ్ కళాశాలలు, ఫార్మసీ కళాశాలల్లో డిగ్రీ, పీజీలను అభ్యసించే విద్యార్థులందరూ ఈ పోటీలలో పాల్గొనవచ్చునని తెలియజేసారు. ఒకే కళాశాల నుంచి ఎన్ని జట్లు అయినా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని... అయితే ఒక టీమ్‌లో ఆడిన విద్యార్థి మరో టీమ్‌లో ఆడటానికి వీల్లేదని వెల్లడించారు. మ్యాచ్‌లను నాకౌట్ పద్దతిలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. విజేతలుగా నిలిచిన జట్లకు ప్రశంసా పత్రాలు, మెడల్స్‌తో పాటు విన్నర్‌కు రూ. 50,000, రన్నర్‌కు రూ.30,000, మూడో స్థానంకు రూ.20,000, నాలుగో స్థానంకు రూ.10,000 నగదు బహుమతులను అందజేస్తామని వెల్లడించారు. ఇంకా మ్యాన్ ఆఫ్ ద సిరీస్, బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ అవార్డులను కూడా అందజేస్తామన్నారు. క్రికెట్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనాలనుకునే విద్యార్థులు www.vignan.ac.in/mahotsav/mcc వెబ్‌సైట్‌లో తమ టీమ్‌లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలియజేసారు.

## గురజాల సెగ్మెంటుపై..

# గుమ్మనంగా ప్రయత్నాలు..!!

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గం ఒకటి.900 ఏళ్ళ నాటి చారిత్రిక సంపదను తన పొత్తిళ్ళలో పెట్టుకున్న పల్నాడు ఒక్కొక్క సౌరభాలను వెదజల్లుఊనే ఉంది.ఒక వైపు సున్నం గనులు, మరొ వైపు మొజాయిక్ ఖనాజం, ఇంకొక వైను సామెంఎ పరిశ్రలకు కావాల్సిన ఖనాజాన్ని దాచుకుని ఇక్కడి ప్రజలకు పనితో పాటు ఆదాయాన్ని కూడా పంచుతోంది. ఎవరు అధికారంలో ఉంటే వారే శాసించే నేపధ్యం ఉన్న నియోజకవర్గంపై అందరి కళ్లు పడినట్లు తెలుస్తోంది.రాజకీయంగా మంచి ద్వితీయశ్రేణి నాయకత్వంతో పాటుగా వచ్చే ఆదాయాన్ని మూడో కంటికి తెలియకుండా చేరే వేసే నాయకగణంకు ఇక్కడ కొదవలేదు.

**గెలుస్తామన్న ధీమానా..మైనింగ్ మూ(ట)లాలపై ఆశాలా?**

రాష్ట్రంలో అత్యంత ధనిక నియోజకవర్గాలలో ఒకటిగా భావిస్తోన్న గురజాల నియోజకవర్గంపై అనేక మంది నేతలు ఆశలు పెట్టుకున్నారు.కొందరు మైనింగ్ సామ్రాజ్యాన్ని ఏలాలన్న లక్ష్యంతో ముందుకు వస్తే. కొందరు ఆధిపత్య రాజకీయాలను నడపాలన్న ముందు చూపుతో మరొకరు నియోజకవర్గంలో పోటీ చేయాలన్న తలంపుతో వస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. 1955లో గురజాల నియోజకవర్గం ఏర్పడింది. అప్పటి నుంచి మైనింగ్ ఉన్నప్పటికీ ఎవరు దాని జోలికి వెళ్ళలేదు.ఇప్పటి వరకు 14 సార్లు జరిగిన ఎన్నికల వరకు ఏ ఎమ్మెల్యే మైనింగ్ వ్యవహారాఆలో చేతులు దూర్చలేదు. 2014 ఎన్నికల దగ్గరనుంచి ఎమ్మెల్యే ల చూపు దానిపై పడింది. ఒక వైపు ఆదాయం తీసుకుంటున్నప్పటికీ రెండ వైపు కార్మికులకు పని లభించేందుకు కృషి చేసేవారు. అయితే ఇక్కడ మైనింగ్‌లో గుత్తాధిపత్య జరిగిన నేపధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు రేగాయి.ఇదిలావుంటే 2019 లో జరిగిన ఎన్నికలలో మైనింగ్ రూపు రేఖలే మారిపోయాయి.15 మంది లీజులు తీసుకోవడంతో అందరికి పనులు లభించాయి. ఎవరికి వారు మాకు మైనింగ్ ఉందన్న భానవతో ఎవరికి ఇష్టం వచ్చినట్లుగా వారు వ్యవహరించారు. వ్యవహరిస్తున్నారు. ఈనేపధ్యంలో సమస్యలను ఒక కొలిక్కి తీసుకురావాలన్న భావనతో మైనింగ్‌పై కల్పించుకోవాల్సి వచ్చింది.కాగా, మైనింగ్ సామ్రాజ్యాన్ని ఏలే క్రమంలో అనేక చిన్న చేపలు నీరు దొరక్క ఇబ్బందులు పడ్డట్లు చిన్న వ్యాపారులు చేసుకునే మిల్లులనుంచి ట్రేడింగ్ మందకొడొగా ఉండటంతో వారుఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏది ఏమైనా మైనింగ్‌పై పట్టు సాధించుకుని సంపాదించుకోవచ్చున్న భానతో కొందరు నేతలు రంగంలోకి దిగుతున్నట్లు తెలుస్తోంది.

**బీసీ కార్డు ప్రయోగించే అవకాశం ఉందా..?**

గురజాల నియోజకవర్గంలో బీసీ కార్డు ప్రయోగించే అవకాశం ఉందా..?అన్న కోణంలో చర్చ జరుగతోంది.1955 లో ఆవిర్భవించిన గురజాల నియోజకవర్గంలో ఇప్పటి వరకు 14 ఎన్నికలు జరిగాయి. అయితే 1999లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి నర్సరావుపేట ఎంపిగా గా పోటీ చేస్తున్నక్రమంలో గురజాల నుంచి బిసి కార్డును రంగంలోకి తీసుకురావాలని భావించి ఆమేరుకు జంగా కృష్ణమూర్తికి అవకాశం కల్పించారు. ఆ తరువాత 2004 కూడా అదే అస్త్రాన్ని ప్రయోగించి సక్సెస్ అయ్యాఆరు. ఈ తరుణంలో కొంత మంది వ్యతిరేకించడంతో 2009లో జంగాను కాదని అదే సామాజిక వర్గంకు చెందిన ఆలా వెంకటేశ్వరరావు రంగంలోకి దించి అబాసు పాలయ్యారు. అయితే 2014 లో వైసిపి జంగా కృష్ణమూర్తికి టిక్కెట్ ఇచ్చినా ఆయన గెలవలేక పోయారు. దీనికి అనేక కారణాలు చెపుతున్నప్పటికీ ఓటమి చెందడంపైనే అధిష్టానం యోచించింది.ఈ నేపధ్యంలో 2019లో జంగాను కాదని గురజాలలో పోటీ చేయాలని కాసు మహేష్‌రెడ్డిని రంగంలోకి దించారు. జగన్ మేనియా.. కాసు కుటుంబానికి ఉన్న రాజకీయ అనుభవం, దానికి తోడు రెడ్డి సామాజిక వర్గం తోడు కావడంతో కాసు మహేష్‌రెడ్డి సుమారు 30 వేలమెజారిటీతో విజయం సాధించారు.ఈ రికార్డు గురజాల నియోజకవర్గం చరిత్రలోనే లేదు. ఏది ఏమైనా 2019 నుంచి కాసు పాలనలో అనేక చిత్ర విచిత్రాలు చోటు చేసుకున్నాయి. అభివృద్ధి కూడా అదే విధంగా జరిగంది. గతంలో ఎన్నడూలేని అభివృద్ధిని సాధించిన కాను కార్యకర్తలను, అందరిని కలుపుకు పోవడంలో ఫెయిల్ అయ్యాఆరన్న భావన వ్యక్తమవుతోంది. దీనికి తోడే ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మద్య గత కొంతకాలంగా కోల్డు వార్ నడుస్తోందని వైసిపిలోని చిన్న కార్యకర్త దగ్గరనుంచి అధిష్టానం వరకు తెలిసిందే అయితే ఇప్పటి వరకు సఖ్యత సక్రమంగా లేకపోవడంతో గురజాల నుంచి మరో కేండిడేట్ వస్తున్నట్లుగా తెలుస్తోంది.జంగా కూడా నేను కూడా గురజాల బరిలో ఉన్నా నన్న విషయాన్ని తన అనునూయలుకు తెలియజేసినట్లు తెలుస్తోంది. ఈనేపధ్యంలో కేడర్ కొంత అయోమయానిక గురయ్యారు.

**సామాజిక సాధికార యాత్ర ఎందుకు ఆగింది..?**

గురజాల వైసిపిలో ఇద్దరి మద్య రగడ జరుగతుందనడానికి నిదర్శనంగా సామాజిక సాధికార యాత్ర కార్యక్రమమే నిదర్శంగా మారింది.ఈ నెల 26 వ తేదీన గురజాలలో సామాజిక సాధికార యాత్ర ఉంటుందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి విలేకరులతో చెప్పారు.కాగా, సాధికార యాత్రను కోఆర్డినేట్ చేస్తున్న ఎంపి విజయశాయిరెడ్డి జంగాకు ఫోన్‌చేసి 26 కార్యక్రమం గురించి తెలపిన నేపధ్యంలో నాకు తెలియదు..నేను రావడంలేదు.. అని సమాధానం ఇచ్చుఇనట్లు సమాచారం.సాధికార సభకు స్థానికంగా ఉండే బిసి నేతలు హజరుకాకపోవడం మంచిది కాదన్న భావన అందరిలో కలుగుతుందని ఈ విషయంలో అందరితో చర్చిన తరువాత మళ్ళీ తేదీ ఖరారు చేద్దామని ఎమ్మెల్యేకు విజయసాయిరెడ్డి చెప్పినట్లు సమాచారం.

**అందరి దృష్టి గురజాలపైనే :**

గురజాల నియోజకవర్గంపై సిటింగ్ ఎమ్మెల్యే కాసుతోపాటుగా, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి,ప్రస్తు త నర్సరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయలు, మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డి దృష్టి ఉన్నట్లు సమాచారం అందుతోంది.అయితే సిటింగు లకే 90 శాతం సీటు ఇవ్వనున్నట్లు సమాచారం అందుతోన్న సామాజిక పోలరైజేషన్‌తో మారే అవకాశాలు లేకపోలేదు. ఇందులో కృష్ణదేవరాయలు పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. కృష్ణదేవరాయలు ఎంపిగా పోటీ చేయడంతో పాటుగా ఆయన భార్యను అసెంబ్లీ బరిలో నిలబెట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం అందుతోంది. మోదుగుల వేణుగోపాలరెడ్డి తన కున్న పరిచయాలతో గురజాలలో పోటీచేయాన్న భావనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ జంగాకృష్ణమూర్తి కావాలని ఇప్పటికే అధిష్టానంకు తెలిపినట్లు తెలుస్తోంది. ఇలా పోటీ పడుతోన్న నేపధ్యంలో గురజాల సీటు అయోమయం పడే అవకాశం ఉంది.అయితే ఇంతమంది మాకు టిక్కెట్ కావాలని అభ్యర్థిస్తున్న నేఫధ్యంలో కేడర్ ఎలు వైపు వెళ్ళాలో అర్ధంకాకుండా ఉంది. ఈనేపధ్యంలో అధిష్టానం స్పష్టమైన ప్రకటన చేయని పక్షంలో నియోజకవర్గం గందరగోళంలో పడే అవకాశం ఉంది.

# అభివృద్ధిని విస్మరించిన వైసీపీ

## నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా॥చదలవాడ అరవిందబాబు



నరసరావుపేట (మేజర్‌న్యూస్): రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్న వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా॥చదలవాడ అరవింద బాబు అన్నారు,అభివృద్ధిని విస్మరించిన వైసీపీని రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. పట్టణంలో స్థానిక కాకతీయ నగర్లో జరిగిన "బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమంలో డా॥చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి వైసీపీ వైఫల్యాలను గుర్తు చేస్తూ అవగాహన కల్పించారు. సంక్షేమం,అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్ విస్మరించాడన్నారు. వైసీపీ పాలన వచ్చి ఐదేళ్లు ముగుస్తున్నా రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. పేదలకు అందించే సంక్షేమ పథకాల అమలుకు ఎన్నో నిబంధనలు పెట్టి పేదలకు లబ్ధి జరగకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు జగన్ భారంగా మారిపోయాడన్నారు, అందుకే జగన్‌ని ఇంటికి పంపుదామా అంటూ ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలోని గ్రామాలన్నీ మురికి కూపాలుగా మారాయన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను వైసీపీ నిర్వీర్యం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కావూరి శ్రీనివాసరావు, యూనిట్ ఇన్–ఛార్జ్ చిక్కిలి మస్తాన్ వాలి, బూత్ కన్వీనర్ పెండ్యాల అప్పారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పునాటి శ్రీనివాసరావు, పొదిలి కోటయ్య,బండ్ల నరసింహారావు, గొల్లపూడి శేషయ్య, పూర్ణ, కాకతీయ నగర్ మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జెట్టిపాలెం పల్లెనిద్రలో ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్



రెంటచింతల మేజర్ న్యూస్: మండల కేంద్రమైన జెట్టిపాలెం గ్రామంలో ఫ్రెండ్లీ పోలీసులో భాగంగా పల్లెల్లో నిద్ర చేయడానికి అధికారులు శ్రీకారం చుట్టారు. పోలీసులు ప్రజలతో మమేకమైతు సమస్యల పరిష్కారం కోసం వినూత్న పద్ధతికి అంకురార్పణ చేశారు. జిల్లా పోలీసు ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయా స్టేషన్‌ల, ఇతర విభాగాల ఉన్నతాధికారులు పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంపిక చేసిన గ్రామాలలో పోలీసు అధికారులు ఒక రాత్రిపూట బస చేసి శాంతియుత వాతావరణం కల్పించడంతో పాటు పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నారు. సాధారణంగా పల్లె నిద్ర కార్యక్రమాన్ని హరితహారం కార్యక్రమం అమలు చేసే సమయంలో పంచాయతీరాజ్, రెవెన్యూ, తదితర శాఖ అధికారులు చేపట్టేవారు. కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం తమ నియోజకవర్గాల్లో అప్పుడప్పుడు పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పోలీసులు మాత్రం పల్లె నిద్ర కార్యక్రమాన్ని ఆరంభించడం ఇది తొలిసారి. వారానికి ఒక గ్రామంలో ఈ పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభ కళాశాలలో వరల్డ్ ఎవల్యూషన్ డే




మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో శుక్రవారం వరల్డ్ ఎవల్యూషన్ డే నిర్వహించారు. సమావేశానికి ప్రిన్సిపాల్ వెంకటనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ డార్విన్ పరిణామ సిద్ధాంతం జీవ శాస్త్రంలో పరిశోధనకు మూలమని వివరించారు. ఈ సమావేశంలో జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జె బి కే ఎస్ ప్రసాద్ జన విజ్ఞాన వేదిక ఆశయాలను వివరించారు. పలనాడు జిల్లా జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు ఆదినారాయణ డార్విన్ సిద్ధాంతంలోని ముఖ్యంశాలు దాని వలన ఉపయోగాలు పాఠ్యాంశాలు సిలబస్‌లో తొలగించిన విధానం గురించి వివరించారు. కళాశాల లెక్చరర్ ఆశాజ్యోతి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సైన్స్ మరియు టెక్నాలజీ అభివృద్ధి జరగాలని, రీకాంబినేట్ డిఎన్ఏ ద్వారా వివిధ రకాలైన రోగాలను తగ్గించవచ్చు అని వివరించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బంగారుతల్లి పథకంపై అవగాహన



మాచర్ల, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు గురజాల డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గ్రబు నాయక్, ఎంపీడీవో సరోజినీ దేవి, ఎంఈఓ అల్లి సురేష్ బంగారు తల్లి పథకం పై గౌతమ్ స్కూల్, కిడ్స్ పాఠశాలలో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం రాయవరం సచివాలయంలో తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించి, సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



## గోలి బ్రిడ్జిపై మొసలి సంచారం

రెంటచింతల మేజర్‌న్యూస్: మండలంలోని గోలి గ్రామంలో బ్రిడ్జిపై మొసలి కలకలం రేగింది. గోలి నుంచి జెట్టిపాలెం మార్గంలో వెళ్లగా ఒక్కసారిగా మొసలి కనిపించడంతో భయాందోళనకు గురయ్యారు, గతంలో కూడా మొసలి వచ్చినట్లు గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

**భయాందోళనలో గ్రామస్థులు..**

ప్రతి రోజు ఉదయం వేళలో అందరూ పొలానికి వెళ్తున్న రైతులు మొసలి ఉదయం వేళ ఒడ్డుకు వస్తుండడంతో భయాందోళనకు గురవుతున్నారు. అక్కడ మహిళలు ఎక్కువగా ఉదయం పూట గుడ్డలు ఉతుక్కుంటారు, స్వాముల స్నానం చేస్తుంటారు, ఫారెస్ట్ అధికారులు స్పందించి వెంటనే మొసలిని పట్టుకుని జూ పార్క్ కు తరలించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## డా.ముప్పాళ్లకు ఐఎం.ఎ. అవార్డ్




చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇచ్చే 'ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డు ఫర్ ఇండిడ్యూవల్ ఎక్సలెన్స్' అవార్డ్‌ను స్థానిక జానకి నర్సింగ్ హెూమ్ వైద్య నిపుణులు డా. ముప్పాళ్ల హనుమంతరావు అందుకున్నారు. గురువారం సాయంత్రం మంగళగిరిలో జరిగిన స్టేట్ ఐఎంఏ సమావేశంలో డా.ముప్పాళ్ల ఈ అవార్డు అందుకున్నారు. వీరు హాస్పటల్ బోర్డ్ ఆఫ్ ఇండియా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వీరు ఐఎంఏ లో ఎంతో కాలంగా క్రియాశీలకంగా పని చేస్తున్నారు. అలాగే వైద్యులకు ఎదురయ్యే అనేక సమస్యలు పరిష్కరించడంలో డా.ముప్పాళ్ల తీవ్రంగా కృషిచేశారు. ఈ నేపథ్యంలో వీరు అలిండియా ఐఎంఏ అధ్యక్షులు చేతులు మీదుగా ఈపురస్కారం పొందారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐఎంఏ అధ్యక్షులు డా.రవికృష్ణ, కార్యదర్శి డా.ఫణీంద్ర పాల్గొన్నారు.

## రజక ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: రజక ఆత్మగౌరవం మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘ నాయకులు కంభంపాటి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో శుక్రవారం ఉదయం రజక ఆత్మ గౌరవ మహాసభ గోడపత్రికను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మిగిలిన కులాల మాదిరిగానే రజకులకు ఆర్థిక, రాజకీయ రంగాలలో సముచిత స్థానం కల్పించాలని, దశాబ్దాలుగా రజకులు కోరుకుంటున్నా ఎస్సీ జాబితాలో చేర్చాలని, అలాగే ప్రధాన రాజకీయ పార్టీలు రజకులను రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు శాసనసభ,పార్లమెంటు స్థానాలలో సీట్లు కేటాయించాలని అన్నారు. అలాగే ఇతర బీసీ కులాల మాదిరిగా రజకులకు 50 సంవత్సరాలకు పెన్షన్ అందించాలన్నారు. సమాజంలో అట్టడుగు బాగాన ఉన్నా రజకులలో చైతన్యం తీసుకువచ్చి వారి అభివృద్ధికి తోడ్పడే అందుకే ఈనెల 26న రజిక ఆత్మగౌరవ మహాసభను ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ సభకు ప్రతి ఒక్క రజకు పురుష , మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మండల జనసేన ఉపాధ్యక్షులుగా శరత్



నాదెండ్ల, మేజర్‌న్యూస్: నాదెండ్ల మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులుగా దడదాసుల శరత్ నియమితులయ్యారు. శుక్రవారం నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ ఆయనకు నియామక పత్రం అందజేశారు.

పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే ప్రతి ఒక్కరినీ పవన్ కళ్యాణ్ గుర్తిస్తారని ఈ సందర్భంగా రాజా రమేష్ తెలిపారు. తన నియామకం పట్ల శరత్ మాట్లాడుతూ నాకు పదవి ఇచ్చిన అధినేత పవన్ కళ్యాణ్‌కు, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావుకు, నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయనున్నట్టు వెల్లడించారు.

## టిడిపిని వీడి వైసీపీలో చేరిక

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: దుర్గి పట్టణం ముదిరాజ్ కులానికి చెందిన 15కుటుంబాలు వారు టీడీపీ పార్టీని వీడి వైసీపీలోకి చేరారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వై.యస్.అర్.సి.పి అధ్యక్షులు & పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల నాయకులు ఉన్నారు.

# వైసీపీ పాలనలో కాపులకు తీవ్ర అన్యాయం



మంగళగిరి మేజర్ న్యూస్: కాపులకు ముఖ్యమంత్రి జగన్ తీవ్ర అన్యాయం చేస్తున్నారని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కాపుదళం నాయకులు విమర్శించారు. శుక్రవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో కాపుదళం కన్వీనర్ రంగిశెట్టి నరేంద్ర(బాబి), రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నె కుసుమ విలేకరులతో మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్ల జగన్ పాలనలో కాపులకు జరిగినంత అన్యాయం గత 40 ఏళ్లలో ఎప్పుడూ జరగలేదని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లను కల్పించగా జగన్ వచ్చీ రావడంతోనే వాటిని రద్దుచేసి కాపుల పట్ల తనకున్న ద్వేషాన్ని బహిరంగంగానే చాటుకున్నారని మండిపడ్డారు. అలాగే రాష్ట్రంలోనే పనిచేస్తున్న కాపు ఉద్యోగులకు ప్రధాన పోస్టులు దక్కనివ్వకుండా ఉద్దేశ్య పూర్వకంగా అణగదొక్కుతూ తమ సామాజికవర్గం వారికే ప్రధాన పోస్టులను కేటాయిస్తున్నారని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కాపులకు కల్పించిన ఐదు శాతం రిజర్వేషన్‌ని జగన్ నిలుపు చేయడంతో 14,343 మంది కాపు నిరుద్యోగులు సచివాలయాల్లో ఉద్యోగాలు కోల్పోయారన్నారు. కాపు కార్పొరేషన్‌కు చెందిన రూ.3,100 కోట్లను వైసీపీ ప్రభుత్వం మళ్లించి కాపులకు అన్యాయం చేసిందన్నారు. కాపు నేస్తాన్ని సగానికి తగ్గించి 1.2 లక్షల మందికి మాత్రమే అందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కాపులను ఓటు బ్యాంకుగా వాడుకుని వదిలేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం ద్వారా 4,528 మంది కాపు విద్యార్థులకు లబ్ది కలిగిందన్నారు. ఎన్టీఆర్ ఉన్నత విద్యా పథకం ద్వారా రూ.28.26 కోట్లతో 1,413 మంది విద్యార్థులకు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాలో రూ.5 కోట్ల వ్యయంతో కాపు భవన్స్ నిర్మాణం చేస్తే జగన్ రెడ్డి వాటిని నిలిపేశారన్నారు. కాపులకు ఇంత అన్యాయం జరుగుతుంటే ప్రభుత్వంలో ఉన్న కాపు నాయకులు తమ పదవులను కాపాడుకునే ప్రయత్నంలో ఉంటూ అన్యాయాలను ప్రశ్నించకపోవడం శోచనీయమన్నారు. కాపులకు అన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ది చెప్పడానికి కాపులు నిర్ణయించుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో తాడేపల్లి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు బొర్రా కృష్ణవందన, తోట సాంబశివరావు, ఆకుల ఉమామహేశ్వరరావు, గాదె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# బర్రెలక్క గెలుపుకు పట్టం కట్టండి : ఐకాస బాలకోటయ్య

తుళ్లూరు మేజర్ న్యూస్ : తెలంగాణలోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన కర్నే శిరీష ( బర్రెలక్క)కు కొల్లాపూర్ ఓటర్లు అండగా ఉండి, గెలుపు పట్టం కట్టాలని ఆంధ్రప్రదేశ్ లోని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. పాలకుల తప్పులకు, తప్పుడు విధానాలకు సాక్షీభూతంగా శిరీష నిలిచారన్నారు. ఉద్యోగం కోసం చేసిన పోరాటం అసెంబ్లీ బరిలో పోరాటంగా మారిందని చెప్పారు. కొలువులు దొరకని పాలనలో తెలంగాణలోని నిరుద్యోగులందరికీ కొలువులు ఇద్దామన్న ఆమె స్ఫూర్తిని అభినందించారు. చరిత్రలో కొన్ని అద్భుతాలు జరుగుతుంటాయని, ఎన్నికలు కూడా ఇలాంటి కొత్త పరిణామాలకు అతీతం కాబోదని అంటూ ప్రజలు దీవిస్తే ఏదీ అసాధ్యం కాదనీ అభిప్రాయ పడ్డారు. తెలంగాణ ఎన్నికల్లో బర్రెలక్క గెలుపు కోసం కొల్లాపూర్ ప్రజలు ఈల గుర్తుపై ఓటేసి కొత్త చరిత్ర రాయాలని బాలకోటయ్య హితవు పలికారు.లిల

# ఏపీ జి ఎల్ ఐ కొత్త బాండ్లు విడుదల చేయాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఏపీ జీఎల్ ఐ ప్ కొత్త బాండ్లు విడుదల చేయాలని సంయుక్త సంచాలకులు డి.అశోక్ కి ఏ పి జి ఆర్ గుంటూరు జిల్లా నాయకుడు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా నాయకులు ఏ పి జి ఎల్ ఐ%×% సంయుక్త సంచాలకులు డి. అశోక్ ని కలిసి కొత్త బాండ్లు విడుదల చేయాలని, కోరారు. 2023 జూన్ 26 నుంచి నిలిచి పోయిన ఏపీ జి ఎల్ ఐ యాప్ ను పునరుద్ధరణ చేసి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు దీనివలన ఉద్యోగులకు ఋణములు, క్లెయిమ్ పొందేందుకు అవకాశం ఉందన్నారు కనుక తక్షణమే ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళి ఏ పి జి ఎల్ ఐ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సంయుక్త సంచాలకులు స్పందిస్తూ డిసెంబర్ నెల లో కొత్త బాండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాష జిల్లా ఉపాధ్యక్షులు , పోతురాజు, రవికుమార్, మురళీ, నగర శాఖ అధ్యక్షులు వై నాగేశ్వరరావు, నగర శాఖ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, సిద్ధార్థ, సంయుక్త కార్యదర్శులు భరత్ కుమార్, కనకారావు దక్షిణామూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద విద్యార్థిని పోటీ పరీక్షలకు తీర్చిదిద్దటమే కౌండిన్య ఐఏఎస్ అకాడమీ లక్ష్యం



పెదకాకాని మేజర్ న్యూస్ : కుల మతాలకు అతీతంగా నామమాత్రపు ఫీజుతో ఎలాంటి లాభాపేక్ష లేకుండా చదువుకున్న అర్హత ఉన్న ప్రతి పేద విద్యార్థిని అన్ని పోటీ పరీక్షలకు తీర్చిదిద్దటమే గౌడ జన సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పడిన కౌండిన్య ఐఏఎస్ అకాడమీ లక్ష్యమని అకాడమీ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ డాక్టర్ ఈ వి నారాయణ పేర్కొన్నారు పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలో నెలకొల్పిన కౌండిన్య ఐఏఎస్ అకాడమీలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఈవీ నారాయణ మాట్లాడుతూ సమాజంలో పేదరికాన్ని ప్రాలదొలాలంటే విద్య ఒక్కటే మార్గమని ప్రగాఢమైన విశ్వాసంతో విద్యను భ్యసించిన ప్రతి ఒక్కరు తమ జీవిత గమ్యాలను చేరుకోవాలంటే పోటీ పరీక్షలు తప్పనిసరని ప్రతి పేద విద్యార్థిని పోటీ పోటీ పరీక్షలకు సంసిద్ధం చేయాలని సంకల్పంతోనే పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలో గౌడ జన సేవా సమితి ఆధ్వర్యంలో కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అకాడమీ ఏర్పాటుకు ఎంతోమంది దాతలు స్వతహాగా ముందుకు వచ్చి తమ సహకారాన్ని అందించారని ఆయన అన్నారు ఒక లక్ష రూపాయల మూలధనంతో ప్రారంభమైన గౌడ జన సేవా సమితి నేడు రెండు కోట్ల 20 లక్షలకు చేరిందని తొలుత ముగ్గురు విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇవ్వడం ప్రారంభించి ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో ఒక కోటి 70 లక్షలు స్కాలర్షిప్ల కింద ఇవ్వడం జరుగుతుందని తెలిపారు

**ఈనెల 27 నుంచి అకాడమీలో తరగతులు ప్రారంభం**

త్వరలో రాబోయే ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలకు శిక్షణ తరగతులు కౌండిన్య ఐఏఎస్ అకాడమీలో ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని డాక్టర్ ఈవీ నారాయణ తెలిపారు ఈ తరగతులకు వివిధ సబ్జెక్టుల్లో నిష్ణాతులైన అధ్యాపకులను ఎంచుకోవడం జరిగిందని అన్నారు సమాజ హితమే జీవనగమనంగా ఎన్నుకున్న నిరంతర శ్రామికులు ఎమ్మెల్సీ కేవస్ లక్ష్మణరావు తమ అపారమైన అనుభవాన్ని పంచుకోవడానికి అకాడమీలో బెస్ట్ ఫ్యాకల్టీ గాను అదేవిధంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో దాదాపు నాలుగు దశాబ్దాలు అర్థశాస్త్రంలో ఆచార్యులుగా సేవలందించి దాదాపు 36 పీహెచ్డీలను తన ఆధ్వర్యంలో చేయించిన ఆచార్య డాక్టర్ ఎం కోటేశ్వరరావు మరో గెస్ట్ ఫ్యాకల్టీ గా సేవలందించడానికి ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు ప్రస్తుతం హైదరాబాద్ యాక్సిడెంట్ స్టడీ సర్కిల్లో రెండు దశాబ్దాల అనుభవంతో వివిధ సబ్జె క్టుల్లో అపార అనుభవం ఉన్న మరి కొంతమంది ఫ్యాకల్టీ అందు బాటులో ఉన్నట్లు తెలిపారు మూడు దశాబ్దాలకు పైగా దేశమంతా అనేకమందికి ఐఏఎస్ కోచింగ్ ఇచ్చి ప్రతి రాష్ట్రంలోనూ ఐఏ ఎస్ ఐపీ ఎస్ ఐఆర్ఎస్ శిష్య బృందాన్ని సంపా దించుకున్న ఎల్లబో యిన సత్య నారాయణ కనుసన్నల్లో డీన్ ఆఫ్ అకాడమిక్ అఫైర్స్‌గా ఈ తరగతులు ప్రారంభించ బోతున్నామని డాక్టర్ నారాయణ తెలియజేశారు వీరితోపాటు ఆదాయ పన్ను చీఫ్ కమిషనర్ ఎం తిరుమల కుమార్ ఐ ఆర్ ఎస్ ఆదాయ పన్ను ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ బివి గోపీనాథ్ ఐఆర్ఎస్ టొబాకో బోర్డు ఈడి అద్దంకి శ్రీధర్ బాబు ఐఏఎస్ జీఎస్టీ మాజీ చీఫ్ కమిషనర్ రవిశంకర్ నారాయణ ఐఆర్ఎస్ లు తమ అమూల్యమైన సలహాలు తగిన సమయంలో అకాడమీకి అందజేస్తారని తెలిపారు ఈ విలేకరుల సమావేశం లో సంస్థ కార్యదర్శి లోకా రాంగోపాల్ వర్మ సం యుక్త కార్యదర్శి సదాశివగౌడ్ కార్యదర్శి బొబ్బిలి వెంకటేశ్వరరావు సీనియర్ జాయింట్ సెక్రెటరీ పామర్తి సాంబశివరావు జల్లెడ శ్రీనివాసరావు రంగారావు గవర్నమెంట్ బాడీ ప్రెసిడెంట్ బండి శివన్నారాయణపాల్గొన్నారు

# సుసంపన్నమైన శ్రీమద్భాగవద్గీత జ్ఞానయజ్ఞం ప్రవచనాలు




గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయం అన్నమయ్య కళావేదికపై చిన్మయ మిషన్ సువీరానందస్వామి వారి శ్రీమద్భాగవద్గీత-జ్ఞానకర్మసన్యాసయోగః జ్ఞానయజ్ఞం ప్రవచనాలు శుక్రవారం సుసంపన్నమయ్యాయి.తొలుత ఆలయ అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు జ్యోతిప్రకాశనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సువీరానందస్వామి ప్రవచిస్తూ శ్రీకృష్ణ పరమాత్మ అర్జుననితో యజ్ఞాలలో శ్రేష్ఠమైనది జ్ఞానకర్మసన్యాసయోగమని, ఆత్మజ్ఞానానికి సంబంధించినదని, జ్ఞానము, లక్షణాలు రెండు కూడా అద్భుతమైనవని తెలిపారు.కర్మలను ఆచరించడం, కర్మ ఫలములను అన్నింటిని భగవదర్పణము చేయుట, క్రియలు, కర్మలను దాని ద్వారానే జరుగుతాయన్న విషయాన్ని జ్ఞానకర్మసన్యాసయోగ అధ్యాయం ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. అందలి విశేషాలను గూర్చి శ్రీకృష్ణ పరమాత్మ అర్జుననితో చెప్పినట్లు భక్తులకు భావయుక్తంగా వివరించారు. ప్రవచనం అనంతరం దేవాలయ పాలకవర్గం సువీరానందస్వామిని ఘనంగా సత్కరించారు.కార్యక్రమానికి జరుగుల బంగారు బాబు సౌజన్యాన్ని అందించారు.

# రోడ్ల దుస్థితిని మెరుగుపరచండి బిజెపి నాయకులు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : జిల్లాబిజెపి పార్టీ నాయకుల పిలుపుమేరకు మన రోడ్డు మన హక్కు అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు . ముందుగా సిటీ బస్టాండ్ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు కాలినడకన రోడ్ల దుస్థితిని పరిశీలించి నిరసన తెలియజేశారు. తదుపరి ఆ రోడ్డు మీదుగా వెళ్లే వాహనదారులకు పువ్వులను అందజేసి రోడ్ల పరిస్థితులని వివరించారు. తదనంత రం. బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో. కూర్చుని నీరో చక్రవర్తిని తలపించే విధంగా రాష్ట్రం అభివృద్ధి. చెందిందనే . ఊహాగానాల్లో ఉన్నా రని, తక్షణమే రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందుల్ని పరిష్కరించ చాలని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వ పథకాల తో ప్రజలు అభివృద్ధి చెందుతున్నార.నే ఊహగానాల్లో తేలి ఆడుతున్నారని ,నేటి రోడ్ల పరిస్థితి దానికి భిన్నంగా అద్వా నంగా. తయారయినాయని, ప్రయాణికులు ప్రయాణించలేని పరిస్థితులు స్పష్టంగా కనబడు తున్నాయన్నారు .కేంద్రం ఇచ్చిన నిధులు తో అభివృద్ధి చేయడం మినహా ,రాష్ట్రంలో ఏ రోడ్డు ని వేయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు . రాష్ట్రానికి వచ్చే ఆదాయ వనరు.లను వివిధ పేర్ల మీద స్కీములకు ఖర్చు చేసి రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చారని, రాష్ట్రంలో అభివృద్ధి జరగ లేదని రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రోడ్ల పరిస్థితిని ఎన్నో నెల ల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని, అయినా రాష్ట్ర ప్రభుత్వానికి చలనం లేదని తక్షణమే మండలంలోని అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల కష్టాలను నెరవేర్చకపోతే రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఉప్పలపాటి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వర రావు, మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, రూరల్ అధ్యక్షులు మారెళ్ళ సాంబశివరావు, ఓబీసీ కన్వీనర్ పడమటి రాధాకృష్ణ, కొంగర జోగేంద్ర ప్రసాద్, ఈశ్వర నాయుడు, చౌదరి దానబోయిన శివాజీ, శ్రీనివాసరావు ,కారుమూరి మోహన్రావు,. యల్లేశ్వరరావు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌కు అభినందనలు తెలిపిన రాము



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు జి డి సి సి బ్యాంక్ ఛైర్మన్ ఆర్ సీతా రామాంజనేయులు (లాలుపురం రాము) అభినందనలు తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా గవర్నర్ శుక్రవారం గుంటూరు మండలం లాలుపురం ఏ ఎస్ ఆర్ కన్వెన్షన్ కు విచ్చేశారు. ఈ సందర్భంగా రాము గవర్నర్ కు పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమ గ్రామానికి రావడం ఆనందకరమని అన్నారు.

## ధూళిపాళ్లకు బెయిల్ పట్ల హర్షం



గుంటూరు, మేజర్ న్యూస్ : పొన్నూరు మాజీ శాసనభ్యులు సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పైన వైకాపా పెట్టిన అక్రమ హత్యాయత్నం కేసులో భాగంగా హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన తరుణంలో గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్న తెలుగుదేశం శ్రేణులు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ ,సంగం డైరీ డైరెక్టర్ కంచర్ల శివరామయ్య, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారి ,జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, డాక్టర్ నిమ్మల శేషయ్య, ఉప్పుటూరి పేరయ్య, చంద్రగిరి బాబు, మల్లె ఈశ్వర రావు, టీడీపి ముఖ్యనేతలు బి సి నేతలు పెద్దసంఖ్యలో పాల్గున్నారు.

## పేదల వాడల్లో పారిశుద్ధ్యం కరువు : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్: బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో 5వ డివిజన్ రామిరెడ్డి తోట, ప్రకాష్ నగర్ ప్రాంతలలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోను స్థానిక టిడిపి నాయకులు జనసేన నాయకులుతో కలిసి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ, గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పారిశుధ్యం కరువైందని, డ్రైనేజీ మురుగు నీరు ఇళ్లలోకి వస్తుందని పేదల ఎక్కువగా ఉండే వీధుల్లో ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోతుందని పబ్లిసిటీ కోసం గొప్పలు చెప్పుకునే వైసీపీ ప్రభుత్వ నాయకులు స్థానిక %మీూా%, నగర మేయర్ దీనికి సమాధానం చెప్పాలని. ఏ ప్రభుత్వంలో లేని విధంగా చెత్త మీద కూడా పని వేసిన చెత్త ప్రభుత్వం ఈరోజు పారిశుధ్యం పట్ల పూర్తిగా గాలికి వదిలేసారని, ముఖ్యంగా పేదలు ఉండే ప్రాంతాలలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడడం వల్ల వారు ఆరోగ్యం పాలవుతున్నారని ఇప్పటికైనా మొద్దు నిద్ర వదిలి తూర్పు నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న ప్రాంతాలను నగరపాలకు సంస్థ దృష్టి సారించాలని లేని పక్షంలో ప్రజలందరితో కలిసి నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు చిలక వెంకటేశ్వరావు, జాగార్లమూడి శ్రీనివాస్ రావు, ఉమా, పాసం కృష్ణ, కార్పొరేటర్ భారతి గారు,శరత్, బాబు రావు బషీర్, శివకోటి, ప్రేమ్ కుమార్,అశోక్ ,రాగిణి,యోసోబు, సింహాద్రి, వెంకట కోటయ్య. జనసేన నాయకులు :- యాట్ల దుర్గ, శరత్,మణికంత, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం లో అర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీషో

గుంటూరు మేజర్ న్యూస్ : లక్ష్మీపురం లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం లో శుక్రవారం అర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీషో ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన ను డాక్టర్ బూసిరెడ్డి దీప్తిరెడ్డి మరియు ఆధ్యాత్మికవేత్త పెద్ది రమణ రావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. డాక్టర్ బూసిరెడ్డి దీప్తిరెడ్డి మాట్లాడుతూ ఈ అర్టిస్ట్రీ షో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని గుంటూరు ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో బంగారం నాణ్యత స్వచ్ఛమైన బంగారం నాణ్యతతో కూడిన బంగార ఆభరణాలు అందరికీ అందుబాటులో ఉంటాయి అన్నారు. స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్ లు మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గుంటూరు షోరూంలో అర్టిస్ట్రీ షో నవంబర్ 24 నుండి 27 వరకు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ ఆభరణాలు అద్భుతమైన కళా నైపుణ్యంతో అంతులేని హుందాతనంతో కూడినవి, నగిషీ చెక్కిన ప్రతి ఆవరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మక నిదర్శనంగా నిలుస్తాయి.... ఇంకా "మైన్" ద్రవీకరించిన వజ్రాలు, వివాహం మరియు పార్టీ సంబరాల కోసం "ఎరా" అన్ కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి "ప్రెష్యా" జాతి రత్నాల



సముదాయం, "ఏత్నిక్" హస్తకళ నైపుణ్యాలతో తయారైన ఆభరణాలు "జోల్" అధునాతన డిజైన్ లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోసుకుంటాయి .."డివైన్" భారతీయ ప్రాచీన సాంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు.. ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గుంటూరులో ఏర్పాటు చేయటం జరిగిందని 22 క్యారెట్ పాత బంగారం మార్పిడి పై 0% తగ్గింపును పొందండి.. మలబార్ తమ వినియోగదారులకు 10 నాణ్యమైన వాగ్దానాలు అందిస్తుందని ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు, మరియు రాళ్ల విలువతో కూడిన పాదదర్శక ధరలపట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణా లను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100% విలువ మరియు నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్క్ ధృవీకరించబడిన స్వచ్ఛమైన HUID అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్లు నాణ్యత పరీక్షలు నిర్వహించి ఐ.జి.ఐ మరియు జి ఐ.ఏ ద్రవీకరించబడిన వజ్రాలు బైబ్యాక్ గ్యారెంటీ నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ ,జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతమైన మూలాల నుండి బంగార సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది... దేనితోపాటు మలబార్ గ్రూపు కి సంబంధించిన మూలమైన సంస్థ ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటిని సామాజిక సంస్థాగత బాధ్యత రూపంలో ఆరోగ్యం ,ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం, మహిళా సాధికారిక ఇంకా పర్యావరణ పరిరక్షణ విభాగాలలో తమ వంతు సహాయం అందిస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనం బాల వాణి, శ్రావణి, అన్నపరెడ్డి సంధ్యారాణి మరియు మలబార్ సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లాలుపురం గ్రామంలోని ఏ.యస్.ఆర్ కన్వెన్షన్ సెంటర్ నందు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమం కోసం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలును వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "వికసిత్ భారత్ సంకల్పయాత్ర" కార్యక్రమ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ యస్



అబ్దుల్ నసీర్ అహ్మద్ ని మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందజేసిన గుంటూరు నగర మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు, యం.పి ఆళ్ళ అయోధ్య రామి రెడ్డి, యం.యల్.ఎ మద్దాలి గిరిధర్ తదితరులు.

## నరేంద్ర పై తప్పుడు కేసులు ఎన్ని పెట్టిన భయపడేది లేదు



పొన్నూరు మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే సంగం డైరీ చైర్మన్ బ్యూటీ పార్లర్ నరేంద్ర కుమార్ పై ఎన్ని తప్పుడు కేసులను పెట్టి ఇబ్బందులు పెట్టినా భయపడేది లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. మా నాయకుడిని ప్రజల నుండి దూరం చేయాలను కోవటం అవివేకం అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేము న్యాయస్థానాలను నమ్ముకున్నాం. చివరకు న్యాయమే గెలిచిం దన్నారు. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రభుత్వ అరాచకాలను, తప్పిదాల ను ప్రశ్నిస్తున్నారనే అక్కసుతోనే స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రోద్భలంతో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పై మోపిన అక్ర మ కేసులు కోర్టులో ఉరట లభిం చడం వైకాపా నాయకులకు చెంప దెబ్బ లాంటిది అన్నారు. అసలు సంబంధం లేని కేసులో నరేంద్ర కుమార్ పేరు చేర్చి ఆయనను అరెస్ట్ చేయడానికి చేసిన ప్రయ త్నాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ తప్పుడు కేసులపై పెట్టే శ్రద్ద నియోజకవర్గ అభివృద్ధి పై పెట్టాలని కిలారి రోశయ్య కు హితవు పలికారు. హైకోర్టులో బెయిల్ మంజూరైన సందర్భంగా నరేంద్ర గారికి మిగిలిన 14 మందికి అండగా ఉన్న రైతులకు, సంగం డెయిరి సిబ్బందికి, తెలుగు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినంద నలు తెలియజేస్తూ పొన్నూరు పట్టణంలోని ఐలాం డ్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామా రావు విగ్రహానికి పూలమాలలు వేసి తమ ఆనం దాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూ డి బాబురావు, గుంటూరు జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, మాజీ కౌన్సిలర్లు తానికొండ లక్ష్మీనారాయణ చౌదరి, శిలార్ బాషా, నాయకులు తోటకూర నరేష్, తమ నం రవి, సముద్రాల ఆశీర్వాదం, అరె వర ప్రసాద్, బాబ్జి, కరీముల్లా బాజీ, ఇస్మాయిల్, రాజు, నాగేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల మరమ్మత్తులకు రూ 73.65లక్షలు మంజూరు : వెంకటరమణ



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 83 ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాలు, రెంటు ఫ్రీ అంగన్వాడి కేంద్రాల కనీస అవసరాలు, మరమ్మతులకు ప్రభుత్వం 73 లక్షల 65 రూపాయలు మంజూరు చేసిందని పొన్నూరు ఐసిడిఎస్ సి డి పి ఓ ఎస్ వెంకటరమణ తెలిపారు. శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలకు ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రాజెక్టు పరిధిలోని 67 ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాలు, 16 రెంట్ ఫ్రీ అంగన్వాడి కేంద్రాల మరమ్మత్తులకు నిధులు మంజూరయ్యాయని చెప్పారు మనబడి నాడుబి నేడు పథకం ఫేస్‌బి2 కింద ఈ నిధులు మంజూరయ్యాయని వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లోని టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, వైరింగ్, పెయింటింగ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. సమావేశంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న గుంటూరు సమగ్ర శిక్ష అభియాన్ ఏ ఈ సుబ్బారావు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల మరమ్మత్తుల పనులు పేరెంట్ కమిటీల ద్వారా పూర్తి చేస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు కమిటీలు ఏర్పాటు చేసి బ్యాంకుల్లో ఖాతాలు ప్రారంభించాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలకు పలు సమస్యలు, సందేహాల గురించి ఆయన నివృత్తి చేశారు. తక్షణమే అంగన్వాడి కేంద్రాల మరమ్మత్తులు పనులకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, ప్రాజెక్టు సూపర్వైజర్లు పద్మావతి, సంపూర్ణ, అలివేలు మంగ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమము



మాచవరం, మేజర్‌న్యూస్: కొత్తగనేసునిపాడు గ్రామం లో ఈ రోజు జరిగిన '''ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి ''' ప్రోగ్రాము లో గత టీడీపీ పాలనలో వారు చేసిన అవినీతి, జన్మభూమి కమిటీల దోపిడీ ఏ విధముగా చేశారో , కాసు మహేష్ రెడ్డి అన్న పాలనలో జరిగిన అభివృద్ధి గురించి చక్కగా వివరించిన ఎంపీపీ లక్ష్మీ రెడ్డి గారు మరియు వైసిపి పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

### సిఐటియు నాయకులు బండ్ల మహేష్



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అతి తక్కువ వేతనాలతో ప్రభుత్వ రంగ విభాగంలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నారని వారి శ్రమకు తగ్గ ఫలితం లభించడం లేదని సిఐటియు నాయకులు బండ్ల మహేష్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అంగన్వాడీ వర్కర్లకు చేసిన వాగ్దానాలు నెరవేర్చాలని కోర్టు తీర్పుల ప్రకారం అంగన్వాడి వర్కర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని లేకపోతే డిసెంబరు 8 నుంచి నిరవధిక సమ్మెలోకి పోనున్నట్లు తెలిపారు. సిఐటియుతోపాటు ఏఐటియుసి, ఐఫ్ టియూ యూనియన్లకు చెందిన అంగన్వాడి వర్కర్లందరూ సమ్మెలో పాల్గొంటున్నారని ప్రభుత్వం సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. సమ్మె నోటీసును ఐసిడిఎస్ కార్యాలయంలో సంబంధిత అధికారికి అందజేశారు.

## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ



ఈపూరు, మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన ఈపూరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఇంట్లో చదువుకునే పిల్లలు అందరికీ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కోతలు విధించింది అన్నారు. అర్హులైన పథకాల్లో కోతలు విధిస్తున్నారన్నారు. కరెంటు చార్జీలు,బస్ చార్జీలు పెంచి ప్రజలను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. పెన్షన్ 3000 చేస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చాక ఇప్పటికి మూడు వేలు చేసింది లేదన్నారు. ఇళ్ల స్కీములను చెప్పి ఒక్క ఇల్లు లబ్ధిదారుడికి ఇచ్చిన దాఖలాలు లేవని, ఎక్కడ చూసినా అవినీతి తప్ప అభివృద్ధి కనబడడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ సైదులు,బొల్లా సుబ్బారావు,చేపల మల్లయ్య, గోనుగుంట్ల శ్రీనివాసరావు, మద్దం గోవిందు,నాగ మల్లయ్య,రామారావు, శ్రీనివాసరావు,వెంకట్రావు,ముద్ద కోటేశ్వరరావు,జంగం ముసలయ్య,కోట గురుబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# వై ఏ పీ నీడ్స్ జగన్ కార్యక్రమం



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: పిడుగురాళ్ల మున్సిపాలిటీ6వ సచివాలయం నెమిలిరెడ్డి బజార్ 9వ వార్డు 16 వ వార్డుల పరిధిలో వై ఏ పీ నీడ్స్ జగన్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ పేదల జీవితాలలో వెలుగులు ఉండాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ రావాలని వైసీపీ మండల కన్వీనర్ చింతా రామారావు అన్నారు. పట్టణంలోని 9వ వార్డు,16 వ వార్డు ల పరిధిలో శుక్రవా రం వైఏపినీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలోని సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా బోర్డును ఆవిష్కరించారు. సచివాలయం లో గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్ అవసరం, సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ పరిపాలన కేవలం సంపన్నులకే పరిమితమైనదన్నారు. పేదలను నిర్లక్ష్యం చేసిందన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తానన్న చంద్రబాబు నాలుగు విడతలంటూ ప్రతి రైతుకు పత్రాలు పంపిణీ చేసి అందులో కేవలం రెండు విడతలు మాత్రమే జమచేసి మిగిలిన రెండు విడతల సొమ్ముకు పంగనామాలు పెట్టారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించారన్నారు. ప్రమాణ స్వీకారోత్సవం చేసిన నుండి మేనిఫెస్టో అమలుపరచి పేదల గుండెల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిలిచిపోయారని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను క్షేత్రస్థాయికి తీసుకు వచ్చారన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు, సంక్షేమ పథకాల లబ్ధిదారులందరూ కుల, మత, పార్టీలకతీతంగా అండగా నిలవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు చింత వెంకట రామారావు, మున్సిపాలిటీ జెసిఎస్ ఇంచార్జ్ జూలకంటి శ్రీని వాసరావు, వార్డు కౌన్సిల ర్లు కత్తెర పు వాసుదేవరెడ్డి, మాదాల కిరణ్, షేక్ నసీమా అబ్దుల్లా, ఉన్నం భారతి, ఆంజనే యులు అన్నెం పద్మావతి బంగారు రెడ్డి, గుర్రం అప్పిరెడ్డి, అజ్మీరా శారద బాయి, వార్డు కన్వీనర్లు, గృహ సారథులు, వాలం టీర్లు సచివాలయం స్టాప్, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం



మాచర్ల రూరల్, మేజర్‌న్యూస్: మాచర్ల మండల పరిధిలోని అమ్మాని జమ్మలమడక గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లు స్వామి, ఎంపీపీ బూడిద మంగమ్మ తనయులు మండల వైసీపీ నాయకులు బూడిద శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను, ప్రతి ఒక్కరికి అందిన సంక్షేమాన్ని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముక్క చౌడమ్మ గురవయ్య ,వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి ,గోబ్బూరి సుబ్బయ్య ,దుర్గేమెపూడి సీతారమిరెడ్డి గపేర్ల మల్లయ్య, అదెయ్య ,మల్లెల శ్రీను, గంగానబోయిన లక్షమయ్య,పరిమళ లక్ష్మయ్య ,మున్నా రామకృష్ణ ,గోపాల్ రెడ్డి ,అప్పయ్య ,ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ చైర్మన్ బూడిద సైదులు, ఓరుగంటి జయభారత్ రెడ్డి ,కన్వీనర్ వీరారెడ్డి, మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు బ్రహ్మం నాయక్ ,వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వాలేంటర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సచివాలయాలలో పార్టీ రంగులా: జూలకంటి బ్రహ్మానంద రెడ్డి



మాచర్ల, మేజర్ న్యూస్:ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీలకు పోలిన రంగులు వేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ మాచర్ల నియోజకవర్గంలోని మాచర్ల మండలం చింతల తండా గ్రామంలో జాతీయ జెండా దిమ్మెకు అధికార పార్టీ రంగులు వేయటం కోర్టు ధిక్కరణతో పాటు భారత రాజ్యాంగాన్ని అవమానించడమేనని మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ కార్యక్రమాలు గాని పార్టీ మీటింగ్ లు గాని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించడం దారుణం అని ప్రభుత్వ కార్యాలయాలలో పార్టీ జెండాలు ఆవిష్కరించే సంస్కృతికి తెరలేపిన వైసిపి నాయకులు త్వరలోనే తహసిల్దార్ మండల పరిషత్ పోలీస్ స్టేషన్లలో పార్టీ జెండాలు ఎగరవేస్తారేమోనని, నియంతృత్వ పోకడలను పోతున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు యువత నడుం బిగించాలని, పోరాటాలు చేసేందుకు తెలుగుదేశం పార్టీతో చేతులు కలపాలని, సంక్షేమ కార్యక్రమాల ప్రచారం పేరుతో పార్టీ కార్యక్రమాలు చేపడుతూ అందులో అధికారులను భాగస్వాములను చేయటం సిగ్గుచేటని, పార్టీ కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్న అధికారులు మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలని బ్రహ్మారెడ్డి అన్నారు.

# రాజపేట ఘటనను ఖండించిన బహుజన సమాజ్ పార్టీ



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని రాజాపేట గ్రామంలో ఉన్న బాలుర గురుకుల విధ్యాలయంలో పిల్లల పై జరిగిన ఘటనలను స్థానిక బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఎన్నో రోజులుగా సరైన తిండి లేదని, వసతులు లేవని, తిండి పెట్టి వసతులు కల్పించాలని కోరితే గుడ్డలు విప్పి పిల్లలను పశువులను కొట్టినట్టు ఒళ్ళంతా రక్తం వచ్చేవిధంగా కొడుతున్నట్టు పిల్లలు తెలిపారనే వార్తలు వస్తున్నాయని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, పల్నాడు జిల్లా అధ్యక్షులు నల్లపు కొటేశ్వరావు అన్నారు. ఉపాధ్యాయులు తమ ఇల్లల్లో పిల్లలచేత వెట్టి చాకిరి చేయిస్తున్నట్టు, లైంగిక వేధింపులకు గురిచేస్తున్నట్టు విద్యార్థులు తెలియ జేస్తున్నారని వార్తా మాధ్యమాల్లో తెలియవచ్చిందన్నారు.. కలెక్టరుకు తమ గోడు తెలియ జేసేందుకు రాజా పేట నుండీ మద్దిరాల మీదుగా 15 కిలోమీటర్ల పైన నరసరావుపేట కలెక్టర్ ఆఫీసుకు కాలినడకన 50 మంది విద్యార్థులు బయలు దేరారం టే వారు అక్కడ ఎన్ని ఇబ్బందులకు, ఎంత మానసిక వేదనకు గురౌతు న్నారో దీన్నిబట్టి తెలుస్తోంద న్నారు.. బండ్ల గణేష్ అనే వ్యాయామ ఉపాధ్యాయుడు అసలు మనిషా పశువా? అని ప్రశ్నించారు. అతనిపై అధికారులు వెంటనే తీవ్రమైన చర్యలు తీసుకొని విధులనుండి తొలగిం చాలని బహుజన సమాజ్ పార్టీ తరుపున డిమాండ్ చేసారు.

# ప్రత్యేక హెూదా రావాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలి



పెదకూరపాడు మేజర్‌న్యూస్: పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామంలో పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో యూత్ జో డో బూత్ జో డో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంటా గోపి మాట్లాడుతూ గ్రామంలోని యువకులకు దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన ఆవశ్యకతను వివరించి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రావాలన్నా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలన్న రైతులకు రుణమాఫీ జరగాలన్న రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలన్నారు రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వ చర్యలకు అడుగులకు మడుగులు ఒత్తుతూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో విఫలమయ్యాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ముప్పెర ఉదయ్ శంకర్ తొర్లకుంట వినయ్ కుమార్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.ప్రత్యేక హెూదా రావాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలి పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామంలో పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో యూత్ జో డో బూత్ జో డో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంటా గోపి మాట్లాడుతూ గ్రామంలోని యువకులకు దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన ఆవశ్యకతను వివరించి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రావాలన్నా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలన్న రైతులకు రుణమాఫీ జరగాలన్న రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలన్నారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వ చర్యలకు అడుగులకు మడుగులు ఒత్తుతూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో విఫలమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ముప్పెర ఉదయ్ శంకర్ తొర్లకుంట వినయ్ కుమార్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

